నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
ఆదివారం 26 అక్టోబర్ 2025 పేజీలు 8



# పంచాయతీ రాజ్ ఏఈపై కలెక్టర్ ఆగ్రహం

**నత్తనడక నడకన కిచెన్ షెడ్ పనులు**
**వారం రోజుల్లోగా పనులు పూర్తి చేయాలి**
**పనులలో జాప్యం వహిస్తే చర్యలు తప్పవు**
**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్.**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్ పనులు నత్తనడక నడుస్తున్నాయని పంచాయతీ రాజ్ ఏ ఈ పై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు వారం రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ జారీచేశారు.పనులలో జాప్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.యాదాద్రి భువనగిరి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.రోజు మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనం పెడుతున్నారు లేదా అని విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు.స్కూల్ ఆవరణలో పిచ్చి మొక్కలు ఉన్నాయి మొత్తం శుభ్రం చేయాలి అని మున్సిపల్ కమిషనర్ కి ఆదేశాలు జారీ చేశారు.స్కూల్ గేటు కింద ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ఏ ఈ ని ఆదేశించారు.ఈ సంవత్సరం 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం 100% శాతం రావాలి అని చెప్పారు. ఇప్పటి నుండే చదువులో వెనుక బడిన విద్యార్థులను గుర్తించి వారిని దత్తత తీసుకొని వీరిని పది పరీక్షల్లో పాస్ అయ్యే బాధ్యత తీసుకోవాలి అని చెప్పారు.



**యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే నా ధ్యేయం**

# జాబ్ మేళాకు విశేష స్పందన

- తెలంగాణలో భారీ స్థాయిలో నిర్వహించిన జాబ్ మేళా ఇదే..
- నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడూ అండగా ఉంటా
- మంత్రి నల్ల మాద ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రైవేట్ కంపెనీలను అభినందించిన మంత్రి

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా హుజూర్నగర్ లో మెగా జాబ్మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు.(పూర్తి వార్త 2వ పేజీలో)

# వైభవంగా యాదాద్రీశుని నిత్యకళ్యాణం

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలోవీకెండ్స్ రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధి లో భక్తులరద్దీ పెరిగింది..వేకువ జామున ఉదయాన్నే స్వామి వారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ఆలయానికి భక్తులరద్దీ పెరగ డంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది. క్షేత్ర పరిసరాలు భక్తులసందడి కనిపిస్తుంది. దర్శన క్యూలై న్లు, ఆలయ మాఢ వీధుల్లు,కళ్యాణకట్ట, పుష్కరిణి,కొండపై బస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి.. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలోసువర్ణ పుష్పార్చన, వేదఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.



## రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యేబాలు నాయక్ అన్నారు. చింత పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల శివ సాయి కాటన్ జిన్నింగ్ మిల్లు వద్ద సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, స్థానిక నాయకులు,అధికారులతో కలిసి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్. బాలు నాయక్ ప్రారంభించారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్ః**
గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. తాము తలపెట్టిన జాబ్‌మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు. శనివారం అయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. దీనివల్ల హుజూర్నగర్, కోదాడ నియోజకవ ర్గాలు, ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకా శాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్లుకూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్ప నకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ,అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేలాను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటో



మొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండురోజులపాటు జాబ్ మేళా నిర్వహించాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన,వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని అనాన్రు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వ ర్రెడ్డి ,సింగరేణి కాలరీస్ సంస్థహెచ్ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారు .మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతి నిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్ లను అందజేశారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న తుర్కపల్లి యువకులు

**తుర్కపల్లి, మేజర్ న్యూస్**



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమం లో తుర్కపల్లి యువకులు పాల్గొన్నారు. తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన డొంకెన రాజు గౌడ్ ఇప్పటివరకు పది సార్లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులను పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సీఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్ఐ తగ్గియోద్దీన్, గ్రామ యువకులు మేకల పాండు యాదవ్, డొంకెన వంశీ గౌడ్, ఆకుల దుర్గాప్రసాద్, బోయిని కిరణ్ కుమార్, తునికి మధుకర్ గౌడ్. పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కవాతు

**కోదాడ, మేజర్ న్యూస్ః**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా కోదాడ పట్టణంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శనివారం భారీ కవాతు ప్రదర్శన చేపట్టారు. ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి రంగా థియేటర్ చౌరస్తా వరకు పలు ప్రాంతాల వరకు పద సంచాలన్ కొనసాగింది. ఈ సందర్భంగా రోడ్డు వెంట ర్యాలీలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ప్రజలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ,దైవభక్తి కలిగి ఉండాలని, ఆర్ఎస్ఎస్ భావాలను గ్రామీణ ప్రాంతాల్లోకి సైతం తీసుకువెళ్లాలని అన్నారు.

## ఐకెపి సెంటర్ ప్రారంభం

**హాలియా మేజర్ న్యూస్ః**



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం పరిధిలోని చింతగూడెం గ్రామం నందు ఐకెపి సెంటర్ ని అనుముల తాసిల్దార్ రఘు ఘనంగా ప్రారంభించారు. ఎమ్మార్వో మాట్లాడుతూ రైతులు వడ్లు బాగా పండించినారు ప్రతి గ్రామంలో రైతులు ధాన్యం కొనుగోలును ప్రభుత్వం మీ వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసే వద్ద ఏమైనా అంతరాయం కలిగినట్లయితే నా దృష్టికి తీసుకురండి పై అధికారులతో మాట్లాడి ఎమ్మటే పరిష్కరిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలోఏపిఎం లక్ష్మీనారాయణ, సైదులు, విజయ్, ఏఈఓ దుర్గ భవాని, వివో ఏ రేణుక, వివో ప్రమీల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్, మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం తో పాటు, మండలంలోని ముషిపట్ల, పొడిచేడు,దత్తప్పగూడెం, జట్టంగి భావి తదితర గ్రామాలలో అమ్మ కు భరోసా కార్యక్రమంలో భాగంగా వైద్య, మున్సిపల్, అంగన్ వాడి సిబ్బంది ఆధ్వర్యంలో కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భవతుల ఇంటికి వెళ్లి ప్రభుత్వాసుపత్రిలో కాన్పు చేయించుకునేలా వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, వైద్యాధికారి హేమంత్ కుమార్, సిడిపిఓ జ్యోత్స్న, అమరావతి, త్రివేణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, సిహెచ్ఓ దేవకి, ఊర్మిళ,ఇందిరా, భాగ్య, ఉమారాణి, నాగమణి, జ్యోతి మేరీ పాల్గొన్నారు.

## శ్రీ ధర్మశాస్త్ర గ్రామ కమిటీ ఎన్నిక

**నూతనకల్,మేజర్ న్యూస్ః**



మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలోని రామాలయంలో ప్రతిరోజు అన్ని రకాల మాలధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమము నిర్వహించుటకు శ్రీ ధర్మశాస్త్ర గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు గురు స్వామి, కమిటీ గౌరవ అధ్యక్షులు చూడి మధుసూదన్ రెడ్డి తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని రకాల మాల ధారణ స్వాములకు 50 రోజులపాటు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వ హిం చాలనే దృఢ సంకల్పంతో ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలి పారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులుగా కుంట రామిరెడ్డి, ఉపాధ్యక్షులు నేతి గోపి,కార్యదర్శి ఎలిపెద్ది రవీందర్ రెడ్డి,కోశాధికారి మారోజు సదానంద చారి,కార్యవర్గ సభ్యులుగా దేశగాని రవి, కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా సైరెడ్డి వీరారెడ్డి,దేశగాని కరుణాకర్,ఆకుల గణేష్, గంగాధర్ మధు , దామెర్ల సైదులు,కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## ప్రజలు జాగ్రత్తగా ఉండాలిః ఎస్సై మధు

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండలం పోచంపల్లి గ్రామంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి డిజిటల్ కరెన్సీ ట్రేడింగ్ ఈగల్ కాయిన్ పేర్లతో మరియు అధిక వడ్డీల పేరుతో కొందరు మోసగాళ్లు అమాయక ప్రజలకు అత్యాశ చూపించి మోసాలకు లోను కాకుండా గ్రామ ప్రజలను ఉద్దేశించి గుర్రంపోడు ఎస్సై , గ్రామ పోలీసు అధికారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది కావున దయచేసి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 27న మద్యం దుకాణాల డ్రా తీయబడునుః జిల్లా కలెక్టర్

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**



2025-27 సంవత్సరమునకు గాను ఎ4మద్యం దుకాణాలకు లాటరీ పద్ధతి ద్వారా ఈనెల 27న సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్, రాజేంద్రనగర్, రాయగిరి, భువనగిరి మున్సిపాలిటీ, యాదాద్రి భువనగిరి జిల్లా నందు జిల్లా కలెక్టర్ చేతుల మీదగా జిల్లాకు సంబంధించిన (82) మద్యం దుకాణాలకు గాను (2776 )దరఖాస్తు లు స్వీకరించడం జరిగిందని అన్నారు. ఉదయం 11.00 గంటలకు లాటరీ పద్ధతి ద్వారా డ్రా తీయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అంగన్వాడి సెంటర్లో దొంగలు

**తిరుమలగిరి మేజర్ న్యూస్:**
తిరుమలగిరి మండల కేంద్రంలోని కొక్య నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని లాక్య తండా అంగన్వాడి సెంటర్లో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రెండు గ్యాస్ సిలిండర్లు, 30 ప్లేట్లు, రెండు కుక్కర్లు, గిన్నెలు, బాలామృతం ప్యాకెట్లు, నూనె ప్యాకెట్ లు, పాల ప్యాకెట్లు, తదితర సామాన్లను దొంగలించారని, దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని అంగన్వాడీ టీచర్ భూక్య హీరోని తెలిపారు.

# బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్:
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి అనీ డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం ఏర్పాటు చేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమల గిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అగ్రవర్ణాలకే సముచిత స్థానం కల్పిస్తూ బీసీలను అణచివేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అగ్రవర్ణాల కే నామినేటెడ్ పదవులు పెద్ద సంఖ్య లో ఇచ్చిన సందర్భం బీసీలు గుర్తుంచు కోవాలన్నారు రాష్ట్రంలో అగ్రవర్ణ పాలన నడుస్తుంది తప్ప బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందడుగులు వేయడం లేదని ఆయన అన్నారు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్న ప్రభుత్వం అధ్యక్ష పదవుల లో అయినా బీసీలకు సముచిత స్థానం కల్పించకపోతే స్థానికఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన హెచ్చ రించారు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్న రాజకీయ పార్టీ ల నాయకులు బీసీలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోని ఉన్నాయి అని ఆయన హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజక



వర్గాలలో ఏ ఎమ్మెల్యే గెలవాలన్నా బీసీల ఓట్లే అతి కీలకం అన్న విషయం కాంగ్రెస్‌పార్టీ గుర్తుంచుకోవాలి అనీ ఆయన అన్నారు కార్యక్రమంలో.. పగిడి జీడియా యాదవ్ ,పోలగాని వెంకటేష్ గౌడ్, జక్కా నాగేశ్వరరావు, ఎర్రబెల్లి గంగాధర్, నరేష్, శంకర్, మహేందర్, సాయి, ఉదయ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి
## రోడ్డెక్కిన అన్నదాతలు

మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్:



మాడుగులపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కి చెందిన రైతులు ధాన్యం కొను గోలు ప్రారంభించాలని నార్కెట్పల్లి అద్దంకి రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వ హించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 20 రోజులుగా ధాన్యం తీసుకొచ్చినప్పటికీ కొనుగోలు ప్రారంభించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాస్తారోకుతో భారీగా ట్రాఫిక్ స్తంభం చింది. పోలీసులు సంబంధిత అధికారులతో మాట్లాడి రాస్తారోకో విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బద్యా జిల్లా నాయకురాలు, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, శ్రీకర్, అశోక్ రెడ్డి, మండల గురువయ్య, కట్ల ముత్తారెడ్డి, వెంకట్ రెడ్డి మరి కొంతమంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా 18 సంవత్సరాలకు ఒక్కటైన వేమిరెడ్డి బ్రదర్స్

## హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

మునుగోడు,మేజర్ న్యూస్:
మునుగోడు మండలం చల్మెడ గ్రామానికి చెందిన వేమిరెడ్డి బ్రదర్స్ 18 సంవత్సరాలకు గ్రామాభివృద్ధే లక్ష్యంగా శనివారం ఒక్కటయ్యారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థాయి కార్యకర్తల సమావేశంను అద్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, యువత భాగస్వామ్యం, రాజకీయ దిశ వంటి అంశాలపై విస్తృత చర్చ జరిపారు.ఈ సమావేశంలో వేమిరెడ్డి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల నమ్మకానికి తగినవిధంగా పనిచేయడం మా కుటుంబ సంప్రదాయం అన్నారు. ఎవరి సమస్య అయినా అది మన అందరి బాధ్యతగా భావించి పరిష్కారం దిశగా కృషి చేస్తాం అన్నారు. ప్రజలతో మమేకమై సేవ చేయడం ద్వారానే ప్రజా విశ్వాసం దక్కుతుందని చెప్పారు.అనంతరం వేమిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు మనకు ప్రజాసేవా వేదిక అని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం యువత ముందుకు రావాలనీ పిలుపునిచ్చారు. విద్య, ఉపాధి, వ్యవసాయం రంగాల్లో గ్రామం ముందంజలో ఉండేలా



ప్రయత్నిస్తాం అన్నారు. వేమిరెడ్డి బ్రదర్స్ నాయకత్వంలో గ్రామ అభివృద్ధి దిశగా తీసుకుంటున్నందుకు ప్రశంసించి ఘనంగా సన్మానించారు. గ్రామంలోని పలు మౌలిక వసతుల పనులు, రహదారి సదుపాయాలు, నీటి సమస్యలు వంటి అంశాలపై సూచనలు చేయడంతో పాటు వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కార్యకర్తలు కోరారు. గ్రామ ప్రజలు ఒకటైన బ్రదర్స్ అని సంబోధిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పర బోయిన నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు కొంక చంద్రయ్య,నాయకులు కొంక శంకర్, పగిళ్ల శ్రీరాములు,ఉప సర్పంచ్ గాదపాక యాదయ్య, గాదపాక ప్రభాకర్,కొంక రాజయ్య, మాజీ యూత్ అధ్యక్షుడు కర్నాటి రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సైదులు, మాజీ వార్డు సభ్యులు గుండబోయిన శంకర్, మద్ది శంకర్ పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు బయలుదేరి వెళ్లిన యువత
## ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్:



రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని పేర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా లో పాల్గొనేందుకు మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు వద్ద శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు ప్రత్యేక బస్సులలో బయలుదేరిన మిర్యాలగూడ నియోజకవర్గ నిరుద్యోగ యువత.. వారందరికీ ఎమ్మెల్యే అల్ ది బెస్ట్ చెప్పి సాగనంపారు.

## బాలికల పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు

రామన్నపేట, మేజర్ న్యూస్:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాల లో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. విద్యార్థులకి అవగాహన విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపైఅవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకి ఏదైనా ఇబ్బందులు ఉంటే లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా సమస్యలు పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

తిరుమలగిరి మేజర్ న్యూస్ :



తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణంలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కళాబృందం విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమర వీరుల త్యాగాలను ప్రజలకు వివరిస్తూ ఆటపాటల ద్వారా కళా ప్రదర్శనలు చేశారు. ఎండనక, వాననక,చలిఅనక 24 గంటలు శాంతి భద్రతల కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సమాజ పరిరక్షణలో నిలబడేది ఒక పోలీస్ మాత్రమే అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇంచార్జ్ఏ ల్లయ్య,,గోపయ్య, కృష్ణ, సత్యం, గురులింగం, కానిస్టేబుల్ సంజీవ చారి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాస పూజలు

చింతపల్లి మేజర్ న్యూస్:





చింతపల్లి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలోని శివాలయాలలో భక్తులు కార్తీక మాసం పూజలు నిర్వహిస్తున్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని రాజ రాజేశ్వర స్వామి దేవాలయంలో శనివారం కాగడపుష్పజలంతోఅభిషేకం చేశారు. గత 95 రోజులుగా ప్రతిరోజు ఉదయం అభిషేకాలు చేస్తున్నట్లు శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కొమటిశెట్టి .వెంకటయ్య తెలిపారు మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులు తెల్లవారుజామున శివయ్యను దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు ,పూజలు చేశారు.. అదేవిధంగా శనివారము కార్తీక మాసం సందర్భంగా మాల్ కొండ పైన ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చింతపల్లి సాయి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి. ధనంజయ గుప్తా తెలిపారు . వింజమూరు గ్రామంలోని సాగర్ హైవేపై ఉన్న శ్రీ హరిహర క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు ,పూజారి .గోపి శర్మ తెలిపారు.

## విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించడమే లక్ష్యం

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:**



విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించడమే ప్రభుత్వ జూనియర్ కళాశాల తిరుమలగిరి అధ్యాపకులు విద్యార్థుల హాజరు శాతం పెంపు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీర్ఘకాలంగా కళాశాలకు హాజరుకాని విద్యార్థుల ఇళ్లకు అధ్యాపకులు స్వయంగా వెళ్లి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులు తప్పనిసరిగా, క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాల్సిన అవసరాన్ని వివరిం చారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్య ప్రాముఖ్యతను, విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధిలో దాని కీలక పాత్రను తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులలో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడమే కాకుండా, వారిని ప్రేమతో ప్రోత్సహిస్తూ నిరంతర హాజరుతో విద్యలో విజయాన్ని సాధించామని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ మృత్యుంజయ్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవడం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపరచుకొని, ఉన్నత లక్ష్యాల సాధనలో ముందడుగు వేయగలరని అన్నారు. ప్రతీ రోజు తరగతిలో గడిపే సమయం విద్యార్థి భవిష్యత్తు విజయానికి బలమైన పునాదిగా నిలుస్తుంది. హాజరును క్రమబద్ధంగా కొనసాగించడం ప్రతి విద్యార్థి బాధ్యతగా భావించాలని మనం ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం సమిష్టిగా పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన రైతులని ప్రభుత్వం ఆదుకోవాలి

### జిల్లా కార్యదర్శి శివకుమార్..

**తుంగతుర్తి, మేజర్ న్యూస్:**



వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడినారు. కోసిన వరిచేలు ఐకెపి కేంద్రంలో తడిసి ముద్దయినాయని, కోతకు వచ్చిన వరిచేలు గాలి వర్షాలతో నేలలకు ఒరిగినాయని, చేతికి అందిన పంట వర్షాలతో నేలపాలైనాయని రైతాంగం దుఃఖంతో ఉన్నారని ఆయన ఆవేదన చెందారు. పత్తి చేలు పత్తి ఏరకుండానే గింజలు మొలకెత్తి పాచిపోయిందని, అప్పుచేసి పంటలు పండిస్తే మొత్తం పంటలన్ని వర్షార్పణం అయినాయని ఆయన ఆవేదన చెందారు. తడిసిన పత్తి, వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సీసీఐ ద్వారా పత్తిని, ఐకెపి కేంద్రాల ద్వారా వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల మా పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసయ్య, వేర్పుల లక్ష్మయ్య, పివైఎల్ జిల్లా కార్యదర్శి వేర్పుల పరుశురాం . పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవాలి

**ఆలేరు, మేజర్ న్యూస్:**



ఆలేరు పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ కొల్లు రాజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు మండలంతో పాటు మొత్తం జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలు తక్షణమే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొనుగోలు ఆలస్యం అవ్వడం వల్ల అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం తడవకుండా ఉండేందుకు తాడిపత్రి,మేడ్చల్ వంటి సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం వల్ల పంట నష్టపోతుందని ఆయన పేర్కొన్నారు. రైతులను ఎలాంటి కష్టాలు రాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని,కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని,చెట్లు లేకపోయినా ప్రభుత్వమే రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గొటిపాముల శ్రీనివాసరాజు,సహాయ కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు,తట్టు ఆంజనేయులు,నరసింహులు,మల్లయ్య,సామి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థినికి చేయూతనిచ్చిన ఉపాధ్యాయుడు

**నూతనకల్, మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ దంపతులైన దంతాల యుల్లయ్య,ఉప్పలమ్మ ల రెండవ కుమార్తె అనూష మెడిసిన్ లో సీటు సంపాదించి ఎంబిబిఎస్ విద్యను అభ్యసిస్తున్నది.కాగా వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని చెలించిన అదే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న సామ సవేందర్ రెడ్డి విద్యార్థిని అనూషకు 10116/-రూపాయలను ఆర్థిక సహాయంగాశనివారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని అనూషను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించి వైద్య విద్యలో సీటు సంపాదించి వైద్య విద్యను అభ్యసిస్తున్న అనూష తన లక్ష్య సాధనకు కృషి చేస్తూ మున్ముందు తన జీవితంలో ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు క్రోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ ఇరుగు లక్ష్మమ్మ వీరస్వామి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు బుచ్చిమల్లు, ఎల్లయ్య,బిక్షం,సతీష్,నరేష్, మహేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26 నుండి శ్రీ రామ యజ్ఞ మహోత్సవాలు

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**



కార్తీక మాసం సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో ఈనెల 26 నుండి 28 వరకు శ్రీ రామ యజ్ఞ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శనివారం ఆలయ కమిటీ తెలిపింది. ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ ఆధ్వర్యంలో ఈనెల 26న మొదటిరోజు దాతల సహకారంతో ఏర్పాటుచేసిన స్వామివారి నూతన ఉత్సవ విగ్రహాలు రామ దండం ఉదయం7-00 గంటలకు పాత రామాలయం నుండి గుడి ఆవరణలోకి ఊరేగింపుగా తీసుకొని రావడం, రామదండానికి అభిషేకం,స్వామివారికి నూతన వెండి యజ్ఞోపవీతం,ఆంజ నేయ స్వామికి మకర తోరణం, కిరీటం, గధ సమర్పణ రెండవ రోజు 27 న సోమవారం రామదండానికి అభిషేకం, నూతన ఉత్సవ విగ్రహాలకి గులాబీ పూలతో అష్టోత్తర పూజ,మూడవ రోజు28న మంగళవారం విశ్వక్సేన పూజ పుణ్యాహవాచన, ఆంజనేయ స్వామి కి పంచామృత అభిషేకాలు,అరటికాయలతో అలంకారం, అనంతరం శ్రీరామ యజ్ఞం నిర్వహించనున్నట్లు తెలిపారు. అభిషేకాలు, హోమం,మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోదండ రాముడి కృపకు పాత్రులు కావాలని కమిటీ కోరింది.

## ఎన్ హెచ్ టిఎస్ యాప్‌ను ఉపసంహరించుకోవాలి

### అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి

భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:



అంగన్వాడి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎన్ హెచ్ టి ఎస్ యాప్ ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి అన్నారు .శనివారం వారు పోచంపల్లి పట్టణ కేంద్రంలోని అంగన్వాడి ఉద్యోగుల సమావేశానికి హాజరై మాట్లాడుతూ ఎన్ హెచ్ టి యాప్ వల్ల అంగన్వాడీ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఈ యాప్ ను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అదేవిధంగా మేనిఫెస్టో ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 18000 రూపాయలను ఇవ్వాలని దానితోపాటు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలను కల్పిం చాలని బిల్లును తక్షణమే విడుదల చేయాలని అన్నారు .అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని అనేక పోరాటాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం అంగన్వాడీ ఉద్యోగుల కోసం ఆలోచన చేసే విధంగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు ,అంగన్వాడి ఉద్యోగులు జంగమ్మ ,వసంత ,శోభ ,ప్రమీల ,ఉమా రాణి ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలు సమాజ అభివృద్ధికి పునాదులు

## ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ, మేజర్ న్యూస్:**

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ విద్యా సంస్థలు సమాజ అభివృద్ధికి పునాదులన్నారు. కళాశాల ప్రతిష్టను, మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు.కళాశాల పేరును ఆధునిక నమూనా విద్యా సంస్థగా తీర్చిదిద్దుతూ, ప్రజలకు ప్రత్యేక సేవలందించిన మాజీ మంత్రి జైపాల్ రెడ్డి పేరుతో అభివృద్ధి చేసే విషయం పై చర్చలు జరిపినట్టు తెలిపారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు, శిక్షణా ప్రమాణాలను పెంచేందుకు, అవసరమైన వాటిని తక్షణమే గుర్తించి అమలు చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని తమ విద్యా కాలపు జ్ఞాపకాలను తలుచుకున్నారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను ఎమ్మెల్యే కోరారు.కార్యక్రమంలో శ్రీశైల దేవస్థాన




ట్రస్ట్ మెంబర్ చిలువేరు కాశీనాథం, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి రమేష్, పూర్వ విద్యార్థి నాయకులు రాము చౌహాన్, లాలు నాయక్, ఇల్లెంతుల శ్రావణ్, కొండయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడి అరెస్ట్

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**

చెడు వ్యసనాలకు బానిసై, జులాయిగా తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేస్తూ వారి మెడలోంచి బంగారు పుస్తెలతాడు ఎత్తుకు వెళ్ళిన సంఘటన వెలుగులోకి వచ్చింది. నార్కట్ పల్లి మండలం దాసరి గూడెం గ్రామానికి చెందిన ఉప్పుల సునీత ఉదయం సుమారుగా 10 గంటల సమయంలో తన పత్తి చేలో పనిచేసుకుంటూ ఉండగా ఆమె దగ్గరకు ఒక వ్యక్తి బైకుపై వచ్చి ఆమెను మాటలో పెట్టి మెడలో ఉన్న పుస్తెలతాడు లాకొని వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా ఆమె గట్టిగా అరుస్తూ పట్టుకునే ప్రయత్నం చేస్తున్న సమయంలో అటు వెళ్తున్న పోలగాని సైదులు, ఉప్పుల మోహన్ రెడ్డి, అతనిని పట్టుకొని పోలీసులకు సమాచారం వెంటనే నార్కట్ పల్లి పోలీసులు అక్కడికి చేరుకొని అతనిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ సూచనలు మేరకు డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కట్ పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో చేసుకొని సమగ్ర విచారణ చేపట్టి కేస్ తో పాటు ఏడు(5 స్నాచింగ్ం దొంగతనం)



కేసులను త్వరితగతన చేదించారు. చైన్ స్నాచింగ్ కేసు దర్యాప్తులో బొలుగురి శివ వయసు 24 సంవత్సరాలు, వృత్తి ఆటో డ్రైవర్, గ్రామం పులిపలుపుల, మునుగోడు మండలం, నల్లగొండ జిల్లా. అనే వ్యక్తిపై కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు డీఎస్పీ శివరాం రెడ్డి నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో శనివారం నాడు పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు.

# కార్మికుల హక్కులను కాపాడాలి

**ఆలేరు,మేజర్ న్యూస్ :**




స్థానిక ఆర్యవైశ్య భవనంలో శనివారం సిపిఐటియు 11వ మండల మహాసభ మొరిగాడి రమేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ మద్దతుతో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,4 కొత్త లేబర్ కోడ్లను ప్రవేశపెట్టినందుకు కార్మికుల సాధించిన హక్కులు నష్టం పొందుతున్నాయని పేర్కొన్నారు.పనిగంటలను 8 గంటల నుండి 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.రద్దు చేసిన చట్టాలను పునరుద్ధరించి,కార్మికుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.అవిభజిత రంగంలోని హమాలీ,బీడీ,ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు,అలాగే కొత్తగా ఏర్పాటు చేయాల్సిన కాంటాక్ట్ వెల్ఫేర్ ఫండ్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ట్రాన్స్‌పోర్ట్ రంగంలో కొత్తచట్టాల వల్ల డ్రైవర్లు,యజమానులు సమస్యలలో పడ్డారని,వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో కొత్త మండల,పట్టణ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ కార్యక్రమంలో గీత సంఘం జిల్లా నాయకులు మోరిగాడి వందన,చెక్క పరశురాములు ,వద్దేమాన్ విప్లవ్,గోపాల జగన్ తదితరులు హాజరయ్యారు.

# అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాద వితరణ

**నేరేడుచర్ల,మేజర్ న్యూస్:**

నేరేడుచర్ల పట్టణం లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార



సమితి రాష్ట్ర సభ్యుడు చిన్నపల్లి శ్రీను గురు స్వామి, ధర్మపత్ని వెంకటలక్ష్మి, అయ్యప్ప దేవాలయ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, కొత్తూరు వెంకటేశ్వర్లు గురు స్వామి, చిట్యాల శ్రీను, సైదిెండ్డి,మన్నేం దుర్గారావు,యారవ సురేష్, డాక్టర్ సైదులు, నటరాజ్, రామకృష్ణ, పెద్దిరాజు, నాగరాజు,గుంజ సురేష్,రాకేష్, తిరుపతిరావు,మచ్చ శ్రీను,సుక్కి తదితరులు పాల్గొన్నారు.

# యూకేలో స్వామివారి కల్యాణం

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**

శనివారం రోజు యూకే లోని గ్లోస్టర్ నగరంలో యునైటెడ్ కింగ్డమ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్వెన్షన్ హాల్ నందు శ్రీ స్వామి ంవారి రోజువారి కైంకర్య ములలో భాగంగా



సుప్రభాత సేవతో ప్రారంభించబడి తదుపరి ఆరాధన, కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కైంకర్యములలో తెలుగు అసోసియేషన్ చైర్మన్ శ్రీ సత్య ప్రసాద్, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి తో పాటు భక్తులు,పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

**కోదాడ, మేజర్ న్యూస్:**



నాగుల చవితి వేడుకలను కోదాడలో శనివారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర నాగేంద్ర స్వామి పుట్ట వద్ద భక్తులు వేల సంఖ్యలో తరలించారు. భక్తులు వేల సంఖ్యలో తరలించారు ఉదయం తెల్లవారుజాము నుంచే మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టలో పాలు పోసి స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల పండువగ జరిపారు.భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పదివేల మంది భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నిరుపేద కుటుంబానికి ప్రతిభ యూత్ ఆర్థిక సహాయం

**నాగారం,మేజర్ న్యూస్:**



నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వంగూరి వెంకటయ్య అనారోగ్యంతో బాధ పడుతూ ఈ నెల 16న మరణించారు.శనివారం ప్రతిభ యూత్ అసోసియేషన్ వారు ఆ కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పేరాల గోపి మాట్లాడుతూ గ్రామంలో ఏ కుటుంబం ఆపదలో ఉన్న ప్రతిభ యూత్ అండగా ఉంటుందని,ప్రజలని చైతన్యం చేయటం కోసం అనేక రకాల అవగాహనా కార్యక్రమాలు, సేవ కార్యక్రమాలు చేయటంలో యూత్ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బోడ కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి వంగూరి అవిల్ల మల్లు, వంగూరి కుమార్, వంగూరి బాలరాజు,వంగూరి మహేష్,యల సమ్మయ్య ,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దేవి సందీప్,యూత్ సభ్యులు సర్వీ యాదగిరి,పేరాల ఉపేందర్,దర్గస్వామి,సురేష్ గ్రామస్థులు యల పాపయ్య,యాదగిరి,అవిలయ్య పరుశరాములు,ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:**



నాగార్జునసాగర్ లోని పైలాన్ కాలనీలో గలఎస్వీఆర్ మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికలు పంపిణీ చేయనైనది. ఈ విద్యా సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించవలసిందిగా ఈ అభ్యాస దీపికలు ఉపయోగించుకోవాలని మండల విద్యాధికారి తరి రాము తెలియజేశారు. గత విద్యా సంవత్సరం ఎస్వీఆర్ మోడల్ స్కూల్ టెన్త్ క్లాస్ లో నాగార్జునసాగర్ పెద్దవూర మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించారని ఈ విద్యా సంవత్సరం కూడా మంచి ఫలితాలు సాధించి పాఠశాల పేరు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని మండల విద్యాధికారి విద్యార్థులకు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు . శనివారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దోతి గూడెం , కనుముకుల ,దంతూరు , జిబ్లాక్ పల్లి, భీమనపల్లి గ్రామాలలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వర్షాలకు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ధాన్యం కోనుగోల్లు వేగవంతం చేయడంలో ప్రభుత్వం ముందుందని అన్నారు. రైతులు ఆరుగాలాలుపండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే పోసి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సామమోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుర్వి వెంకటేష్ గౌడ్, మరి రాజిరెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేణిగుంట్ల లాలయ్య యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్లు కంబాలపల్లి సత్తయ్య, కుసుకుంట్ల అలివేలు కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ధోటి కుమార్



యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య, చింతల శ్రీశైలం,ప్రధాన కార్యదర్శులు బోదాసు ఈదయ్య, తోట శ్రీనివాస్, కాంగ్రెస్ కిసాన్ మండల అధ్యక్షులు ఫకీరు యాదిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి నరసింహ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్ఎన్ఎస్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**

యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆరుట్ల కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదువుతోపాటు, ఆటపాటలలో సంస్కృతిక కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు. చదువులో రాణించేందుకు విద్యార్థులు ముందు నుంచి కష్టపడాలని అన్నారు. యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ గౌరవ అధ్య క్షులు కల్లెం సంపత్ , యూనియన్ అధ్యక్షులు బూడిద శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ శేఖర్ , ఉపాధ్యక్షులు పుట్ట హనుమంత్, ప్రధాన కార్యదర్శి ఇండ్ల మచ్చేందర్ , కోశాధి కా రులు ఆరుట్ల కిషోర్ కుమార్, డంగు నరేందర్, ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు, సంయుక్త కార్యదర్శులు బి అమర్నాథ్ , కార్యవర్గ సభ్యులు శిఖ సాయి కిషోర్ , కర్రే గణేష్ , ఓరుగంటి శివ కుమార్ , పాల్గొన్నారు. కాగా వీరిని ఎస్ఎల్ఎన్ ఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ , ప్రింట్ మీడి యా యూనియన్ కోశాధికారి ఆరుట్ల కిషోర్ కుమార్



శాలు వాలతో సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు జానపద, సినిమా, భక్తి పాటలపై విద్యార్థులు చేసిన డ్యాన్సులు , అలరించాయి. విద్యార్థిని, విద్యార్థులు తమ యొక్క అభిప్రాయాలను , ఆనందాన్ని మధుర జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు.

## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలి

నూతనకల్, మేజర్ న్యూస్:



ఈనెల 27న తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గార్డెన్ లో జరిగే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు, వృత్తి పింఛన్,4 వేలకు పెంచాలని, గీతన్న బంధును అమలు చేసి, ఎక్స్గ్రేషియాను వెంటనే పది లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సభ్యత్వం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నీరా పాలసీని అమలు చేయాలని కోరారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ట్యాంకు బండిపై పాపన్న విగ్రహాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జిల్లా మహాసభలకు రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు,సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు హాజరవునున్నట్లు తెలిపారు.ఈ మహాసభలకు గీత కార్మిక సంఘ సభ్యులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బూడిద మల్లయ్య, తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం నాయకులు బండపల్లి సాగర్, రమేష్, మద్దెల సురేందర్,బత్తిని లింగయ్య,బండపల్లి శ్రీను, సమ్మెట బల్లాన్,సంపత్,వెంకటేష్, ఫోన్నం అబ్బయ్య,మొగుళ్ళ పిచ్చయ్య,బండపల్లి వెంకటేష్, వెంకన్న పాల్గొన్నారు.

## మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు

రామన్నపేట, మేజర్ న్యూస్:



వ్యాపారులు తునికలు, కొలతలలో వినియోగదారులను మోసానికి గురిచేస్తే ఎట్టి పరిస్థితులలోనూ ఉపేక్షించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా తునికల, కొలతల అధికారి కె వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సాయి శ్రీనివాస, హరిహర పుత్ర రైస్ మిల్లులు, సిరిపురం, సర్నేనిగూడెం, వెల్లంకి, రామన్నపేట ఐకెపి, పి.ఎ.సిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాంటాలను, వేయింగ్ మిషన్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ధ్రువీకరించని బాట్లను, తరాజులను, తూకం యంత్రాలను ఎట్టి పరిస్థితులలో వినియోగించరాదని ఆయన సూచించారు. వినియోగదారులు ఏమరుపాటుగా ఉంటే మోసపోయే అవకాశం ఉందని, కొలతలు తూకాలు వేసే సందర్భంలో సిగ్గుపడకుండా, చూసి చూడనట్లుగా వ్యవహరించవద్దని ఆయన తెలిపారు. ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు తూకంలో అనుమానం ఉంటే వేరే కాంటపైన తూకం వేసుకొని సరిచూసుకోవాలని, తేడాలుంటే నిగ్గదీసి అడగాలని, వెంటనే సంబంధిత తూనికలు, కొలతల అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. తామెప్పుడూ అందుబాటులోనే ఉంటామని ఆయన అన్నారు. ఆయన వెంట పి.ఎ.సిఎస్, ఐ.కె.పీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మార్బుల్స్ హమాలీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్:**



మార్బుల్ హమాలీ యూనియన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. రాధిక మార్బుల్ షాపులో ఉన్న హమాలీలు యూనియన్ కన్వీనర్ గా మట్టపల్లి, కో కన్వీనర్ గా అంజిని ఎనకున్నారుఅదేవిధంగా దేవన్నారాయణ మార్బుల్ షాపులో హమాలీలు కన్వీనర్ గా మూడవత్ బాలు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ హమాలీలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. హమాలీల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు సంఘం పోరాడుతుందన్నారు. హమాలీల నూతన కమిటీలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హమాలీలు వెంకటేష్, నాగార్జున, సందీప్, కాలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలి

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ ధాన్యమును అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తహశీల్దార్ జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని పాలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తి దారుల సంఘం (%ఖీూ%) ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ను తహశీల్దార్ ప్రారంభించి మాట్లాడారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారుల వద్ద అమ్ముకొని మోసపోయి నష్టపోవద్ధని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,ఎఓ కీర్తి,మార్కెట్ డైరెక్టర్ కొంపెల్లి లలిత,ఎఈఓ సింహ ప్రసాద్, జిపిఓ మామిడికాల ఎల్లయ్య,మాజీ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య,మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య,సీఈఓ నర్సింహ, రైతు సంఘం డైరెక్టర్ అంతటి వెంకటయ్య, ముక్కముల మత్స్యగిరి, రైతులు బద్దం యాదిరెడ్డి, పబ్బు హనుమయ్య, దడిపల్లి సైదులు, అంతటి పరమేష్,బర్ల రవీందరరెడ్డి,బద్ధం లక్ష్మారెడ్డి, పబ్బు నాగార్జున, పిట్టల చంద్రయ్య,కందికట్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## 16వ సారి రక్తదానం చేసిన ఇంజ నరేష్

**రాజపేట,మేజర్ న్యూస్:**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాపోలీస్ హెడ్ క్వార్టర్లో నిర్వహించిన రక్తదాన శిబి రానికి ఆలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇంజ నరేష్ హాజరై 16 సారిరక్తదానం చేశారు. నరేష్ ఆధ్వర్యంలో మొదటిసారి రక్తదానం చేసిన ఇంజ కరుణాకర్, ఇంజ నాని, ఇంజ కార్తీక్, ఇంజ సాయి లను డీసీపీ అక్షాంశ్ యాదవ్, రాజపేట ఎస్సై అనిల్ కుమార్ అభినందించారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## జిపిఎఫ్ బకాయిలు చెల్లించాలి

## ప్రభుత్వాన్ని నిలదీసిన రిటైర్డ్ ఉద్యోగులు

**నలగొండ ప్రతినిధి, మేజర్ న్యూస్:**

2024లో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిలను, జిపిఫ్ ను చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్షపతి,కన్వీనర్ గణేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బకాయిలను నేటికీ ప్రభుత్వం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అందాల పోటీల నిధులు కేటాయించారు, మాకు మాకు అందాల్సిన జిపిఎఫ్ ను అందించలేదని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠాలు చెప్పిన మాకే ఈ ముప్పు తిప్పలు పెట్టడం ముఖ్యమంత్రికి తగదన్నారు. జిపిఎఫ్, టీఎస్ జిహెచ్ఐఎస్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాడ్యుటి కమ్యూనికేషన్, పిఆర్సి ఏరియాస్ లు పెండింగ్ లో ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 27న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.పదవీ విరమణ వయసు పెంపు నిర్ణయం అమలు ఎప్పుడని ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్లక్ష్యంపై పెద్ద ఎత్తున రిటైర్డ్



ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సమస్యల పరిష్కారం కొరకు కార్యాచరణ ను చేపడతామన్నారు.మాహక్కులు మాకుదక్కేవరకు పోరాటం ఆగదన్నారు. మా సమస్యలపై ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు తక్షణచర్యలు చేపట్టాలని కోరారు.ఇప్పటికే 16 మంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మరణించారని చెప్పారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ముజాద్ అలీ, ఎడ్ల బిక్షం, కర్ణాకర్ రెడ్డి, గౌస్, లతీఫ్, రామకృష్ణా, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షునిగా పూజారి సైదులు

**అడ్డగూడూర్, మేజర్ న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని రఘురామ ఫంక్షన్ హాల్లో జరిగిన కల్లు గీత కార్మిక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు బొమ్మగాని లక్ష్మయ్య, గడ్డం సోమన్న, బోయపల్లి కంఠం, అధ్యక్షులుగా పూజారి సైదులు, ఉపాధ్యక్షులు భూపతి సైదులు, అంబటి బుచ్చయ్య, బొమ్మగాని సైదులు, చిత్తలూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి లు గా కన్నె వీరస్వామి, కూటికంటి రమేష్, కప్పల వెంకన్న, కార్యదర్శిలుగా కొంపెల్లి లాలయ్య, మునికుంట్ల సోమయ్య, సహాయ కార్యదర్శులుగా బండ సత్తయ్య, బీసు నాగరాజు, కోశాధికారి అంబటి భాస్కర్, ఖమ్మం పాటి వరదయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోలగాని జయ రాములు గీత కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాటాడుతూ 50 ఏళ్లు దాటిన గీతా కార్మికులకు 4000 రూపాయల పింఛన్ ఇవ్వాలని కాటమయ్య రక్షణ కిట్టు ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిలో తాటి ఈత ఖర్జూర చెట్లు పెంచి ఇవ్వాలని అన్నారు 2లక్షలవరకు రుణ సదుపాయం కల్పించాలి చనిపోయిన వారికి ఎక్రేషియా ఐదు లక్షల ఇవ్వాలని కోరారు ఎన్నికైన సభ్యులకు కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు




మాట్లాడుతూ సంఘానికి ప్రతి ఒక్కరం కట్టుబడి ఉండి సంఘానికి ఏ అవసరం వచ్చిన కట్టుబడి పని చేస్తామని ఏ సమస్య దగ్గరుండి పని చేస్తామని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో జరిగే 4వ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రం రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి మండలం లోని వివిధ గ్రామాల నుండి కల్లుగీత కార్మికసంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

**మునగాల,మేజర్ న్యూస్:**



నాగుల చవితి వేడుకల్ని శనివారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో మరియు నాగులమ్మ పుట్టల వద్ద ప్రత్యేక పూజలు చేశారు, మండల కేంద్రంలోని స్థానిక పురాతన నాగులమ్మ దేవస్థానం నందు మునగాల గ్రామ ప్రజలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మరియు మహిళలు పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుండి బారులు తీరి పుట్టలో ఆవుపాలు పోసి కోడి గుడ్లు పెట్టి, పసుపు కుంకుమలు పాలు పండ్లు పంచదారను నాగులమ్మకు నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా నాగులమ్మదేవాలయ కమిటీ చైర్మన్ దేవినేని శ్రీలత ఆధ్వర్యంలో 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, మండలంలోనివివిధ గ్రామాల నుంచి మాలాధారణ స్వీకరించిన స్వాములు మరియుభక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈకార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ దేవినేని శ్రీలత, దేవినేని త్రిలోక్ చౌదరి, గింజుపల్లి రమేష్,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగాల స్వామి గౌడ్ ద్వితీయ వర్ధంతి

**వలిగొండ, మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని నెమలి కాలువ గ్రామానికి చెందిన టిడిపి పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు వంగాల స్వామి గౌడ్ రెండవ వర్ధంతి శనివారం నెమలి కాలువ గ్రామంలో ఘనంగా నిర్వహించారు అనంతరం పలువురు మాట్లా డుతూ స్వామి గౌడ్ పార్టీల కోసమే కాకుండా సొంత గ్రామం కోసం ఆయన చేసిన పనులను గుర్తు చేసుకొని కొనియాడారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో స్వామి గౌడ్ లాంటి నాయకుడు ఉండాలని కోరుకున్నారు ఆయన కుమారుడు కిరణ్ కుమార్ గౌడ్ తండ్రి ఆశయాలను కొనసాగించాలని గ్రామస్తులు కోరారు అదేవిధంగా వంగాల స్వామి గౌడ్ టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులుగా, కాంగ్రెస్పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేసి పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేసి తనదైన శైలిలో వలిగొండ మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన వ్యక్తి స్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వంగాల శోభారాణి శిల్ప పారిశ్రామికవేత వంగాల వాసు గౌడ్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న గౌడ్ ఆదర్శ కిరణం మాస పత్రిక ఎడిటర్ వంగాల బాలరాజ్ గౌడ్ కంచి మధు కుంభం వెంకట్ పాపిరెడ్డి మామిళ్ల రత్నయ్య వంగాల అశోక్ గౌడ్ వంగాల రోహిత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

**నేరేడుచర్ల మేజర్ న్యూస్:**



నాగుల చవితి సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలోని శివాలయంలోని పుట్టలో శనివారం మహిళ భక్తులు పాలు, గుడ్లు పోసి భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పండుగ వేడుకను నిర్వహించారు. అనంతరం శివాలయంలో అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం - క్షేత్ర దినోత్సవం

**నూతనకల్,మేజర్ న్యూస్:**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు పరిశోధన కేంద్రంలో అభివృద్ధి చేసిన వరి విత్తనాలను క్యూ ఎస్ ఈ విఅనే కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో కెఎన్ఎం 1638 వరి రకం పై క్షేత్ర దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కార్యక్రమంలో కె ఎన్ ఎం1638 రకం గుణగణాలను రైతులకు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్యూ ఎస్ ఈ వి సూర్యాపేట జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీధర్, సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధనా కేంద్రం కంపాసాగర్ వారు వరిలో రైతు స్థాయిలో నాణ్యమైన విత్తనంఉత్పత్తి ఎలా చేసుకోవాలో వివరించారు. అదేవిధంగా మండల మానిటరింగ్ అధికారి శ్రీమతి రాములమ్మ, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం కంపాసాగర్ వారు వరిలో చీడపీడల నివారణను ఏ విధంగా చేసుకోవాలో రైతులకు వివరించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి భవ్య రైతులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్ రిపేరు సెంటర్ లో కరెంట్ షాక్‌తో వర్కర్ మృతి

**మోత్కూర్,మేజర్ న్యూస్**



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ట్రాన్స్ఫార్మర్ రిపైర్ సెంటర్ లో పనిచేస్తున్న వర్కర్ కరెంట్ షాక్ తో శనివారం మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సెంటర్ లో ఎల్వీ వైండర్ వర్కర్ గా పని చేస్తున్న ఆత్మకూరు (ఎం) మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మద్దిపడిగ భాస్కర్ రెడ్డి (23) వైండింగ్ చేసిన ట్రాన్స్ ఫార్మర్ టెస్టింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ కొట్టింది. తోటి వర్కర్లు గమనించి వెంటనే కరెంట్ ఆఫ్ చేసి స్పృహ లేకుండా పడిపోయిన అతన్ని హుటాహుటిన 108లోభువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలి స్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు తెలిపారు. భాస్కర్ రెడ్డికి ఈ మధ్య వివాహం కుదిరి ఎంగేజ్మెంట్ అయ్యిందని తెలిపారు. మృతునికి తల్లితండ్రులతో పాటు, ఒక సోదరుడు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# సర్కారు బడి రూపురేఖలు మార్చిన మాస్టారు

## సొంత నిధులతో పాఠశాలను అభివృద్ధి చేసిన ప్రధానోపాధ్యాయుడు
## రంగులతో మెరిసిపోతున్న భవనం.. చదువుతున్న 102 మంది విద్యార్థులు





**చింతపల్లి, మేజర్ న్యూస్ః**

ప్రభుత్వ పాఠశాల అంటే అరకొర వసతులు.. అపరిశుభ్ర వాతావరణం.. కనీస మౌలికవసతులు కరువు.శిథిలావస్థకు చేరిన భవనాలు అనే భావన చాలామందిలో ఉంటుంది.కానీ,అందుకు భిన్నంగా దర్శనమిస్తుంది ,నల్గొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, ఆహ్లాదకరమైన వాతావరణం, రంగులతో మెరిసిపోయే భవనం.. విద్యార్థులకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఆ పాఠశాలలో 52 మంది అమ్మాయిలు, 50మంది అబ్బాయిలు చదువుతున్నారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎవరో వస్తారు.. ఏదోచేస్తారు అని ఎదురుచూడలేదు. పాఠశాలలో పనిచేసే ప్రధానోపాధ్యాయులు సొంత నిధులతో స్కూల్ భవనానికి రంగులు వేయించారు. తరగతి గదిలోపల గోడలపై వాల్ రైటింగ్ వేయించారు.పాఠశాల ప్రాంగణంలో చెట్లను నాటారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి ఏ ప్రభుత్వ పాఠశాలకు లేని విధంగా రంగులు వేయించారు.ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు చేసిన పనికి అభినందనలు తెలియజేస్తున్నారు.

### ప్రైవేట్‌కు ధీటుగా తయారు చేశాం
### ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి



కొందరు ప్రైవేట్ పాఠశాలల్లోనే మంచి చదువని భ్రమపడుతుంటారు. కానీ, ప్రభుత్వం నుండి వచ్చే నిధులే కాకుండా తన సొంతనిధు లతో పాఠశాలనుఅభివృద్ధిచేశా రు. ప్రత్యేక చొరవతో విద్యారు కు ఉత్తమ విద్యనందించేలా చేస్తున్నారు. మా పాఠశాలను ప్రైవేట్ కు దీటు గా తయారు చేశామని చెప్పుకొచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి

## జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః**

యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని గుండ్లపల్లి కాలనీలో అమ్మకి భరోసా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మొదటి ప్రసవానికి సిద్ధంగా పూజితతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గర్భధారణ సమయంలో శ్రద్ధ తీసుకోవాలని, సమయానికి ఆహారం తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు. వారి కుటుంబ పరిస్థితుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమయంలో మానసిక ఒత్తిడులు లేకుండా ఉండాలనిసూచించారు. కుటుంబానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు న్యూట్రిషన్ కిట్‌ను వారికీ అందజేశారు. అనంతరం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకోవడం పూర్తి స్థాయిలో ఆరోగ్యకరమైన, ఎలాంటి ఖర్చులు లేకుండా ప్రసవం జరుగుతుంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సమయంలో తల్లి, బిడ్డకు అవసరమైన మందులు, టీకాలు ఉచితంగా అందించబడతాయని తెలిపారు.కాన్పు తర్వాత 102 వాహన సేవ ద్వారా తల్లినిబిడ్డతోకలిపి ఇంటివద్ద దింపే సదుపాయంకూడా ఉందని వివరించారు. మెంతికూర, తోటకూర, పుంటికూర వంటి ఆకుకూరలను పప్పుతో కలిపి వారానికి కనీసం రెండు సార్లు తినాలని చెప్పారు.అలాగే గ్లాస్ పాలు, కొబ్బరి ముక్కలు (ఎండినవి లేదా తాజా), పల్లీలు బెల్లంతో కలిపి, ఖర్జూరాలు, డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని సూచించారు.హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు డాక్టర్ సూచన మేరకు ఐరన్ ట్యాబ్లెట్స్ లేదా ఇంజక్షన్ రూపంలో తీసుకోవడం సూచించారు.ఈ రకమైన ఆహారం ద్వారా గర్భిణికి శారీరకంగా, మానసికంగా ఎదుగుదల ఉంటుంది.అలాగే కాన్పు అయిన తర్వాత ఒక గంటలోపు ముర్రు పాలను తప్పకుండా ఇవ్వాలనే అంశంపై కూడా గర్భిణికి అవగాహన కల్పించారు.ప్రతి నెలలో ఒక రోజు "అమ్మకు భరోసా" కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకి సూచించారు. తద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలియజేశారు. అదేవిదంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తరచూ గర్భిణుల ఇండ్లను సందర్శించి గర్భిణి స్త్రీలఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని తగిన సూచనలు ఇవ్వాలన్నారు.

# మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి



**చివ్వెంల, మేజర్ న్యూస్ః**

హుజుర్‌నగర్‌లో జరగనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజర్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి కోరారు. శనివారం చివ్వెంల మండల కేంద్రంలోని నిర్వహించిన యువజన అవగాహన సదస్సులో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సింగోణి కాలరీస్ లిమిటెడ్ మరియు తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో ఈ జాబ్ మేళా నిర్వహించబడుతోందని తెలిపారు.150 ప్రైవేట్ సంస్థలు పాల్గొంటున్నాయని,సుమారు 2,000 నుంచి 5,000 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని వివరించారు.పదో తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) వరకు అర్హత కలిగిన 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరు కావాలని ఆయన సూచించారు.

# చేనేత రుణమాఫీ, భరోసా అమలు చేయాలి

**చండూరు,మేజర్ న్యూస్ః**



చేనేత కార్మికులకు వెంటనే రుణమాఫీ చేసి,చేనేత భరోసా పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేయాలని చండూరు మున్సిపాలిటీకి చెందిన చేనేత కార్మికులు శనివారం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. చేనేత కార్మికుల సమస్యలపై నినాదాలు చేశారు. చేనేత రుణమాఫీ ప్రకటించి పది నెలలు అవుతున్నా నేటికి అతిగతి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక కుటుందబానికి నెలకు 2,000 చొప్పున అందించాల్సిన చేనేత భరోసా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని. ఇందుకు కావలసిన పత్రాలను కార్మికులు సమర్పించారని కానీ నేటికీ నెలలు అవుతున్న పథకం కాగితాలకే పరిమితమైందని తెలిపారు. నెలవారీగా త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద జమచేస్తున్న మొత్తానికి ప్రభుత్వంనుంచి రావాల్సిన వాటా పెండింగ్ లో ఉందని వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేత రుణమాఫీ విషయంలో ప్రభుత్వం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నిర్లక్ష్యం వీడకుంటే ఆందోళన బాట పట్టక తప్పదని.. ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీస్తామని హెచ్చరించారు. అనంతరం ఎమ్మార్వో చంద్రశేఖర్,ఆర్ఐ ప్రసన్నలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత పరిరక్షణ సేవాసమితి వ్యవస్థాపకుడు రాపోలు ప్రభాకర్, సంగెపు విష్ణుమూర్తి, గజం రాజు, చెరుపల్లి రాజు, గంజి వెంకటేశం, చెరుపల్లి సుదర్శన్, రుద్ర మార్కండేయ, వనం రామకృష్ణ, రావిరాల శ్రీను, కర్నాటి రవి, ఆనందపు యాదయ్య, తిరందాసు బిక్షమయ్య,పాల్గొన్నారు.

# బైక్ చెట్టుకు ఢీ.. వ్యక్తి మృతి

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండలం జూనుతల స్టేజిదగ్గర రహదారిపై బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడంతో ఓవ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అడిశర్లపల్లి మండలం దుగ్యాల గ్రామానికి చెందిన ఆడెపు వెంకటయ్య(55) బైక్‌పై ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఢీకొన్న ప్రభావంతో తీవ్ర గాయాలు కావడంతో వెంకటయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పసుపులేటి మధు తెలిపారు.

# కట్కూరి అంజయ్యకు నివాళులు

**ఆలేరు, మేజర్ న్యూస్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కట్కూరి అంజయ్య మృతిచెందగా కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్ టీవీ,మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ,సాయిగూడెం అధ్యక్షుడు గంగాధరి పరమేష్,కొల్లూరు గ్రామ అధ్యక్షుడు కట్కూరి రవి,కట్కూరి కృష్ణమూర్తి,కట్కూరి గోపి,కట్కూరి కరుణాకర్,గ్రామ పెద్దలు,కులస్తులు తదితరులు పాల్గొన్నారు.